TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 87 | గురువారం, జూలై 25, 2024 | కంప్లమెంటరీ కాపీ | పేజీలు : 4

### గృహ జ్యోతి పథకానికి దరఖాస్తుల

## ఆహ్వానం

### - ఉప ముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న గృహ జ్యోతి స్కీమ్ కు అర్హత ఉండి కూడా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇవాళ మండలిలో ఆయన మాట్లాడుతూ.. గృహ జ్యోతి స్కీమ్‌కు అర్హత కలిగిన వారు గతంలో దరఖాస్తు చేసుకోకపోతే గ్రామీణ ప్రాంతాల్లోని వారు సమీప మండల కార్యాలయాల్లో, పట్టణాల్లో ఉన్నవారు డివిజన్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇది నిరంతరంగా జరిగే కార్యక్రమమని అప్లై చేసుకోని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ ఏ కుటుంబం వాడుకున్నా వారికి జీరో బిల్లులు ఇవ్వడంలో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. గృహ జ్యోతి స్కీమ్ లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయలేదని, గ్రామ సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. అలా వచ్చిన దరఖాస్తులను వడబోసి అర్హత కలిగిన వారందరికీ జీరో విద్యుత్ బిల్లులు అందిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. మొత్తంగా ఈ అయిదు నెలల కాలంలో ఒక కోటీ 79 లక్షల 33 వేల 430కి ఇప్పటికీ జీరో బిల్లులు ఇవ్వడ జరిగిందన్నారు డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి భట్టి.

### ఇచ్చుడో... సచ్చుడో తేల్చుకుందాం...

## వచ్చేయండి


**హైదరాబాద్ :** సొల్లు కబుర్లు వద్దు... తెలంగాణ అభివృద్ధికి కేంద్రంపై కలసి కట్టుగా పోరాడదాం.. జంతర్ మంతర్ వద్ద దీక్షలో కూర్చుని ఇచ్చుడో... సచ్చుడో తేల్చేసుకుందాం అంటూ గులాబీ దళపతి కెసిఆర్ కు సవాలు విసిరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడుతూ, తొలుత రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో పోరాడదామని పిలుపునిచ్చారు. అందరం వెళ్లి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేద్దామన్నారు. ఏకతాటిపైకి వచ్చి పోరాడదామని అన్నారు. కేంద్ర మంత్రులు నిధులు తెస్తారో.. రాజీనామా చేస్తారో తేల్చుకోవాలని తెలిపారు. ఈ మాటలకు సీఎం రేవంత్ రెడ్డి బదులిస్తూ, మెమెప్పుడూ చావు నోట్లో తల పెట్టామని పదే పదే చెప్పలేదన్నారు.. మేం అగ్గిపెట్టే మర్చిపోయి అమాయక విద్యార్థులను బలిగొనలేదంటూ బిఆర్ ఎస్ నేతలపై చలోక్తులు విసిరారు. ప్రతిపక్ష నాయకుడుగా కేసీఆర్ ను రమ్మనండి ముఖ్యమంత్రిగా నేనూ వస్తా.. ఇద్దరం జంతర్ మంతర్ వద్ద ఆమరణ దీక్షకు కూర్చుందాం.. తెలంగాణకు నిధులు తెచ్చుడో.. సచ్చుడో తేల్చుకుందాం.. మీరు తారీఖు డిసైడ్ చేయండి జంతర్ మంతర్ లో దీక్షకు మేం సిద్ధం అంటూ తేల్చి చెప్పారు.



రాష్ట్రానికి నిధులు కోసమైనా కేసీఆర్ దీక్షకు ముందుకు రావాలని సీఎం రేవంత్ కోరారు. పాలక పక్ష నేతగా తాను వస్తా అని.. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ రావాలని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా తాను సిద్ధమన్నారు. నచ్చుడో.. తెలంగాణకు నిధులు తెచ్చుకునుడో జరగాలన్నారు.

### నేడే తెలంగాణ బడ్జెట్...

## తొలిసారి సభకు గులాబీ బాస్



హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ప్రతిపక్షనేత కేసీఆర్ నేడు అసెంబ్లీకి రానున్నారు. రేపు ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. దీంతో కేసీఆర్ సభకు హాజరై ఇందుకు సంబంధించిన చర్చలో ఆయన పాల్గొననున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ సభకు ఒక్కసారి కూడా హాజరుకాలేదు. ప్రతిపక్షనాయకుడి హెూదాలో కేసీఆర్ తొలిసారిగా సభకు హాజరుకానున్నారు. దీంతో కేసీఆర్ ఏం మాట్లాడుతారు? రేవంత్ సర్కార్ పై ఎలాంటి విమర్శలు చేస్తారు? అన్న అంశంపై తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేసీఆర్ అసెంబ్లీకి హాజరు అవుతారా? కారా? అన్న అంశంపై చర్చ జరుగుతోంది. ఓ దశలో కేసీఆర్ పార్లమెంట్ కు పోటీ చేస్తారన్న ప్రచారం కూడా సాగింది. ఎంపీగా విజయం సాధించిన తర్వాత ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారన్న చర్చ సాగింది. అయితే ఆయన ఎంపీగా పోటీ చేయకపోవడంతో ఆ ప్రచారానికి బ్రేక్ పడింది. కాంగ్రెస్ నాయకులు సైతం కేసీఆర్ కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని అనేక సార్లు సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ హాజరుకాకపోవడంపై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ రేపు హాజరవుతుండడంతో అసెంబ్లీలో రేవంత్, కేసీఆర్ మధ్య మాటల తూటాలు పేలే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ అంశం, విద్యుత కొనుగోళ్ల అంశాలపై సైతం కేసీఆర్ అసెంబ్లీ నుంచి క్లారిటీ ఇస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమైనా కేసీఆర్ హాజరైతే రేపటి నుంచి శాసనసభ మరింత రసవత్తరంగా సాగే అవకాశం ఉందన్న చర్చ మాత్రం జోరుగా సాగుతోంది.

### ఆర్టీసీని చంపే ప్రయత్నం చేశారు....

## హరీశ్‌రావుకు మంత్రి పొన్నం కౌంటర్



హైదరాబాద్: ఆర్టీసీ కార్మికులపై బీఆర్ఎస్ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర య్యారు. ఆర్టీసీపై బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. గత పదేళ్లలో ఆర్టీసీ సంస్థను చంపే ప్రయత్నం చేశారని నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. "ఆర్టీసీ కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది.. ఆర్టీసీ కార్మికులను పీఆర్సీ పరిధిలోకి తెస్తామన్నారు. ఆర్టీసీ విలీనంపై ఎప్పటిలోగా అపాయింట్మెంట్ డేట్ ప్రకటిస్తారు. కార్మికుల యూనియన్ పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారు? అని ప్రశ్నించారు. హరీశ్ రావు ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం ఇస్తూ.. బిఆర్ఎస్ పై నిప్పులు చెరిగారు. యూనియన్లు రద్దు చేసి ఇప్పుడు పునరుద్ధరణ గురించి హరీశ్ రావు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు 50 రోజులు సమ్మె చేసినా గతంలో పట్టించుకోలేదని.. ఆర్టీసీ సొమ్మును గత ప్రభుత్వం వాడుకుందని చెప్పారు. ఆర్టీసీకి తాము రూ.300 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి కొత్త బస్సులు కొంటున్నామని.. ఆర్టీసీలో 3,035 మంది ఉద్యోగులను నియమిస్తున్నామని మంత్రి పొన్నం చెప్పారు.

### పార్లమెంట్ ముందు ఇండియా కూటమి

## ఎంపీల నిరసన




న్యూఢిల్లీ: పార్లమెంట్ ముందు ఇండియా కూటమి ఎంపీలు నిరసనకు దిగారు. కుర్చీ బాచావో బడ్జెట్ ప్రవేశ పెట్టిందంటూ బీజేపీపై విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. కేంద్ర బడ్జెట్ లో బీజేపీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలను విస్మరించారని ఆరోపిస్తూ ఆందోళనలు చేపట్టారు. నిన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే, ఎన్డీయేలోని భాగస్వామ్య ఏపీ, బీహార్ వంటి రాష్ట్రాలకు అత్యధిక నిధులు ఇచ్చి.. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

### ఏపీ, తెలంగాణలకు...

## భారీ నిధులు

### : రైల్వే మంత్రి



న్యూఢిల్లీ : ఈసారి బడ్జెట్ లో ఎపి,తెలంగాణ రైల్వే లకు భారీగా నిధుల కేటాయించామని వెల్లడించారు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్.. ఈ రోజు ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించామ తెలిపారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పదింతలు పెంచామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వంద శాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అమృత్ పథకం కింద 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. "అమరావతి రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. అమరావతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు రూపొందించాం. రైల్వే పనులపై డీపీఆర్‌ను నీతి ఆయోగ్ ఆమోదించింది. మరిన్ని అనుమతుల కోసం కొంత సమయం పట్టే అవకాశముంది. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నాం. భూమి కేటాయించాలని అధికారులను ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు" అని కేంద్ర మంత్రి తెలిపారు. 'తెలంగాణలో రైల్వే లైన్లు వంద శాతం విద్యుద్దీకరణ జరిగాయి. రాష్ట్రంలో రూ.32,946 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. అమృత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లు పూర్తిగా అభివృద్ధి జరిగాయి" అని కేంద్ర మంత్రి వివరించారు. తెలంగాణకు రైల్వే బడ్జెట్ రూ. 5,336 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఇక తెలంగాణ పూర్తిగా 100% ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు ఉన్న రాష్ట్రం అని వెల్లడించారు. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 437 అండర్ పాస్ ప్రాజెక్ట్స్ పూర్తయ్యాయని అన్నారు. అలాగే చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని, త్వరలోనే దానిని ప్రారంభిస్తామని అశ్విని చెప్పారు.

### రాజ్యసభ నుంచి ప్రతిపక్ష...

## నాయకుల వాకౌట్




న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రి నిన్న వివక్షపూరితమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని నిరసన తెలుపుతూ ప్రతిపక్షనాయకులు బుధవారం రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. తాను రైతు నాయకులను ఆహ్వానించినప్పటికీ వారిని పార్లమెంటు ప్రాంగణంలోకి అనుమతించలేదని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు. " వారు రైతులు కనుకే వారిని అనుమతించి ఉండకపోవచ్చు. మేమే ఇక వారిని వెళ్లి కలుస్తాము" అన్నారు. మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ " బడ్జెట్ కొందిరికే సంతోషాన్ని కలిగించింది. ఇద్దరికి తప్పించి మిగతా వారందరికీ శూన్య హస్తం చూపింది" అన్నారు. రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్కర్ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాక " వారి ప్రవర్తన సరిగా లేదు. అంతరాయాన్ని రాజకీయ వ్యూహంగా, ఆయుధంగా మలచుకుంటున్నారు. దీని వల్ల ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడగలదు" అన్నారు. ఇదిలావుండగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ బడ్జెట్ లో తమిళనాడును నిర్లక్ష్యం చేసినందుకు జులై 27న జరుగనున్న 'నీతి ఆయోగ్ సమావేశం' ను బహిష్కరించనున్నానని ప్రకటించారు. తమిళనాడుతో పాటు కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఈ సమావేశాన్ని బహిష్కరించనున్నాయి. కాగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ " కేంద్ర బడ్జెట్ పేదలకు వ్యతిరేకంగా, రాజకీయ ఏకపక్షంగా ఉంది" అని విమర్శించారు. ప్రజల సంక్షేమానికి కాక కేవలం ఎన్ డిఏ మిత్రపక్షాలను సంతుష్ట పరిచేలా బడ్జెట్ ఉందని కూడా ఆమె అన్నారు.

## కెసిఆర్‌ని రమ్మనండి

### : సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్ఏలు హరీశ్ రావు, కెటిఆర్ డిమాండ్ చేయడంపై సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్పందించారు. ఢిల్లీలోని 'జంతర్ మంతర్' వద్ద దీక్ష చేయడానికి సిద్ధం అన్నారు. అయితే ప్రతిపక్ష నేతగా కెసిఆర్ కూడా రావాలన్నారు. మీరే తేదీని కూడా డిసైడ్ చేయండన్నారు. 'తెలంగాణకు నిధులు తెచ్చుడో..నచ్చుడో తేల్చుకుందాం' అంటూ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై జరిగిన చర్చలో అధికార, ప్రతిపక్ష నేతలు నూటిపోటీ మాటలనుకున్నారు. దాంతో సభ వేడెక్కినంత పనయింది. ఆంధ్ర సిఎం చంద్రబాబు నాయుడు సైలెంట్ గా కావలసింది రాబట్టుకున్న నేర్పు ఇక్కడ కనబడడం లేదు.



# బడ్జెట్ ఎఫెక్ట్....

## భారీగా తగ్గిన బంగారం ధరలు



న్యూఢిల్లీ: బంగారం, వెండి కొనాలనుకునే వారి బడ్జెట్‌లో తీపి కబురు విని పించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌లో బం గారం, వెండిపై కస్టమ్ డ్యూటీని 4 శాతం తగ్గించారు. అంటే బం గారం, వెండిపై ప్రస్తుతం ఉన్న ప్రాథమిక కస్టమ్ డ్యూటీని 10 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. అలాగే ప్లాటినంపై కస్టమ్ డ్యూటీ ని 6.4 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. బడ్జెట్ ప్రకటన తర్వాత బం గారం ధర రూ.4000 తగ్గింది. వెండి ధర రూ. 3,000 పైగా తగ్గింది. ప్ర కటన తర్వాత ఎంసిఎక్స్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.2036 తగ్గి రూ.70,682కి చేరుకుంది. అదే సమయంలో కిలో వెండి ఈ కాలంలో రూ. 3,000 తగ్గి రూ. 86,000 స్థాయికి చేరుకుంది.

**రూ.4వేలు తగ్గిన బంగారం ధర**

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం (24 క్యారెట్) ధర రూ.4వేలు తగ్గి రూ.70,860కి పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా 24 క్యారెట్ల బంగారం ధర రూ.4వేలు తగ్గి రూ.71,010కు చేరుకుం ది. అయితే శనివారం బులియన్ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 75,550 వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బలపడుతున్న ట్రెండ్, స్థాని క నగల వ్యాపారుల నుంచి డిమాండ్ కారణంగా గత వారం బంగారం ధరలు పెరిగాయి. జూలై 18 నుంచి గత నాలుగు సెషన్లలో వెండి కిలోకు రూ.3,400 తగ్గింది. జూలై 18న కిలో రూ.400 తగ్గి రూ.94,000 వద్ద ముగి సింది. గ్లోబల్ మార్కెట్లో స్పాట్ బంగారం మరోసారి ఔన్స్ 2400 డాలర్లకి చేరుకుంది. స్పాట్ బంగారం ఔన్స్‌కి 2,394 డాలర్ల వద్ద ఉంది. అమెరికా గోల్డ్ ఫ్యూచర్స్ ఒక ఔన్స్ 2,395 డాలర్ల వద్ద ఉన్నాయి.

## నేపాల్‌లో విమానం ప్రమాదం..

# సిబ్బందితోపాటు 19 మంది మృతి



నేపాల్ లో విమాన ప్రమాదం జరిగింది. బుధవారం రాజధాని ఖాట్మండు విమానాశ్రయం నుంచి టేకాఫ్‌కు ప్రయత్నిస్తుండగా విమానం రన్‌వే నుంచి జారిపడి కుప్పకూలింది. దీంతో సిబ్బందితోపాటు విమానంలో ఉన్న 19 మంది ప్రయాణికులు మృతి చెందారు. విమానంలో కొంతమంది సాంకేతిక సిబ్బంది ఉన్నారని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం సమాచార అధికారి జ్ఞానేంద్ర భుల్ హిమాలయన్ వెల్లడించారు. విమానం కుప్పకూలిన తర్వాత మంటలు చెలరేగి దగ్ధమైంది.

విమానం నుంచి పొగలు రావడంతో అగ్నిమాపక సిబ్బంది, భద్రతా సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కాగా..దేశీయ శౌర్య విమానయాన సంస్థకు చెందిన ఈ విమానం నేపాలీ రాజధాని నుంచి రిసార్ట్ పట్టణం పోఖారాకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మారుతున్న సమీకరణాలు..!

# ట్రంప్‌ను వెనక్కి నెట్టిన కమలా హారిస్..!

అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ ఏడాది నవంబర్ 5న జరుగనున్నాయి. రిపబ్లిక్ పార్టీ తరఫున మరోసారి డోనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో డెమొక్రాట్ అభ్యర్థిగా భారత సంతతికి చెందిన కమలా హారిస్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మార్గం సుగమమైంది. కమలా హారిస్ బరిలో నిలుస్తుండడంతో ఎన్నికల్లో గట్టి పోటీ ఉంటుందని భావిస్తున్నారు. తాజాగా ఓ సర్వే కీలక రిపోర్ట్ విడుదల చేసింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కంటే కమలా హారిస్‌కే విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది. ఐపీఎస్ఓఎస్ నేషనల్ పోల్స్ ప్రకారం.. ట్రంప్ కంటే కమలా హారిస్ ముందంజలో నిలిచారు. బైడెన్ అధ్యక్ష ఎన్నికల నుంచి వైదొలగుతున్నట్లు



ప్రకటించిన అనంతరం సోమ, మంగళవారాల్లో ఈ పోల్ జరిగింది. ఆదివారం బిడైన్ ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. జూన్ 27న డోనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల తర్వాత బైడెన్ పోటీ నుంచి తప్పుకోవాలని సొంత పార్టీ నేతల నుంచే డిమాండ్లు వినిపించాయి. తాజాగా నిర్వహించిన సర్వేలో డోనాల్డ్ ట్రంప్‌కు 42శాతం మంది మద్దతు తెలుపగా.. కమలా హారిస్‌కు 44 మందిశాతం అండగా నిలిచారు. దాంతో డెమోక్రటిక్ అభ్యర్థిత్వానికి అవసరమైన మద్దతును కూడగుడుతన్న సమయంలో సర్వేలో ఉపాధ్యక్షురాలికి అనుకూలంగా సర్వే ఫలితం వచ్చింది. ఇంతకు ముందు ఈ నెల 15-16 మధ్య జరిగి సర్వేలో ట్రంప్ 44శాతం.. జులై 1-2 మధ్య జరిగిన సర్వేలో డోనాల్డ్ ఒకశాతం పాయింట్లతో ముందంజలో నిలిచారు. ప్రస్తుతం కమలా హారిస్ మద్దతు పెరుగుతోందని జాతీయ సర్వేలు చెబుతున్నాయి. పోల్‌స్టర్ టోనీ ఫాబ్రిజియో మాట్లాడుతూ హారిస్ ప్రజాదరణ పెరగడం కొంతకాలం పాటు కొనసాగుతుందని చెప్పారు. ఇటీవల నిర్వహించిన జాతీయ సర్వేల్లో 56శాతం మంది ఓటర్లు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వంపై ఆసక్తి చూపించారు. మానసికంగా ధృడంగా ఉండగలరని.. సవాళ్లను ఎదుర్కోగల సామర్థ్యం ఆమెకు ఉందని అమెరికన్లు భావిస్తున్నారు. అయితే, 78 నుంచి 49శాతం మంది ఓటర్లు ట్రంప్‌పై సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం 22శాతం మంది మాత్రమే బిడైన్‌కు ఇదే అభిప్రాయాన్ని ఉందని తెలిపారు. పీబీఎస్ న్యూస్ సర్వే ప్రకారం.. మొత్తం అమెరికన్లలో 87 శాతం మంది ఎన్నికల రేసు నుంచి తప్పుకోవాలని బిడెన్ తీసుకున్న నిర్ణయం సరైందేనని భావించారు. 41 శాతం మంది బిడెన్ నిర్ణయంతో నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో డెమొక్రాట్‌ల గెలుపు అవకాశాలను పెంచుతుందని అంచనా వేస్తున్నారు. ఇక ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అధ్యక్ష అభ్యర్థిత్వం దాదాపు ఖరారైంది. అధ్యక్ష అభ్యర్థికి కావాల్సిన 1,976 కంటే ఎక్కువగానే ప్రతినిధులు ఆమెకు మద్దతును ప్రకటించారు. ఇటీవల డెలావెర్‌లో ప్రచార ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. బిడైన్ ప్రచార బృందంతో భేటీ అయ్యారు. అదేబృందంతో కలిసి పని చేయనున్నట్లు ప్రకటించారు. ఎన్నికలకు సమయం మూడునెలలే ఉందని.. గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్‌పై మండిపడ్డారు.

## 1.5 టిఎంసిల కెపాసిటితో గంధమల్ల ప్రాజెక్టు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: 1.5 టీఎంసీల నీరు నిలిపేలా గంధమల్ల ప్రాజెక్టును నిర్మిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. గంధమల్లపై ఇప్పటివరకు రూపాయి పని కూడా జరగలేదని.. భూసేకరణపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సందర్భంగా శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. గంధమల్ల రిజర్వాయర్ అంశం సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని.. రిజర్వాయర్ పూర్తయితే ఆలేరు ప్రాంతానికి లాభం జరుగుతుందన్నారు. ఈ బడ్జెట్‌లో గంధమల్ల రిజర్వాయర్‌కు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని మల్లన్న కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్ర ఉత్తమ్.. గంధమల్ల గ్రామస్థులు ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. స్థానికులు భూసేకరణకు సహకరిస్తే ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని చెప్పారు. 4.28 టీఎంసీల కెపాసిటీ కావాలంటే గంధమల్ల మునిగిపోతుందన్నారు.

## బడ్జెట్ ప్రసంగంలో అన్ని రాష్ట్రాల పేర్లనూ ప్రస్తావించలేం..

## అలా అని విస్మరించినట్లేనా..? : నిర్మలమ్మ



న్యూఢిల్లీ: తమ ప్రభుత్వ లక్ష్యాలను వివరిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ ఈ ఆర్థిక ఏడాది 2024-25కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. వరుసగా ఏడోసారి వార్షిక పద్దును ప్రవేశపెట్టిన ఆమె వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగంగా అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. రూ. 48.21 లక్షల కోట్ల అంచనాలతో వార్షిక పద్దును ఉభయ సభల ముందుకు తీసుకెళ్లారు. అయితే, కేంద్ర వార్షిక బడ్జెట్‌పై విపక్ష 'ఇండియా' కూటమి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2024 బడ్జెట్ వివక్షపూరితంగా ఉందని, విపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిందని ధ్వజమెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో విపక్షాల ఆరోపణలకు విత్త మంత్రి నిర్మలమ్మ ధీటుగా బదులిచ్చారు. ఇవాళ రాజ్యసభలో ప్రసంగించిన నిర్మలమ్మ బడ్జెట్‌లో ఏ రాష్ట్రాన్నీ విస్మరించలేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ప్రసంగంలోనే అన్ని రాష్ట్రాల పేర్లను చెప్పలేమంటూ గట్టి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 'కేంద్రం ప్రవేశపెట్టే ప్రతీ బడ్జెట్‌లో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లనూ ప్రస్తావించే అవకాశం రాదు. నేను చాలా రాష్ట్రాల పేర్లు చెప్పలేదని.. కేవలం రెండు రాష్ట్రాల గురించి మాట్లాడానని మల్లికార్జున ఖర్గే గారు అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ చాలా కాలం అధికారంలో ఉంది. వాళ్లు చాలా భిన్నమైన బడ్జెట్‌లను సమర్పించారు. ప్రతి బడ్జెట్ ప్రసంగంలోనూ దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లూ ప్రస్తావించే అవకాశం మీకు లభించదని స్పష్టంగా తెలుసు' అంటూ నిర్మలమ్మ గట్టి కౌంటర్ ఇచ్చారు. బడ్జెట్ ప్రసంగంలో ఒక నిర్దిష్ట రాష్ట్రం పేరును ప్రస్తావించని మాత్రానా.. ఆ రాష్ట్రానికి కేంద్రం నిధులు వెళ్లవా..? అని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. మహారాష్ట్రలోని వందవన్‌లో అతి పెద్ద ఓడరేవును ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. కానీ, నిన్నటి తన బడ్జెట్ ప్రసంగంలో మహారాష్ట్ర పేరును ప్రస్తావించలేదన్నారు. బడ్జెట్ ప్రసంగంలో మహారాష్ట్ర పేరు చెప్పనుందుకు ఆ రాష్ట్రాన్ని విస్మరించినట్లా?.. అలా అని ఆ రాష్ట్రం తమను కేంద్ర విస్మరించిందని భావిస్తోందా..? అని ప్రశ్నించారు. ఆ ప్రాజెక్టుకు రూ.76 వేల కోట్లు ప్రకటించినట్లు ఈ సందర్భంగా నిర్మలమ్మ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నాయని దుయ్యబట్టారు.

## 14 గంటల పని ప్రతిపాదనపై ఐటీ ఉద్యోగుల నిరసన...

# మంత్రి ప్రియాంక్ ఖర్గే కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ: ఐటీ ఉద్యోగుల పనివేళలు పెంచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై ఉద్యోగులు భగ్గుమంటున్నారు. రోజుకు 14 గంటల పని ప్రతిపాదనకు నిరసనగా రాష్ట్ర ఐటీ ఉద్యోగులు చేపట్టిన సామూహిక ఈ-మెయిల్ క్యాంపెయిన్‌పై కర్నాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందించారు. ఐటీ పరిశ్రమల నుంచి వచ్చిన డిమాండ్లను కార్మిక శాఖ ముందుంచామని, దీనిపై చర్చలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఉద్యోగులు భయపడాల్సిన అవసరం లేదని, తనకు తెలిసినంతవరకూ ఈ నిబంధన అన్ని ఐటీ కంపెనీలు, ఐటీ ఆధారిత కంపెనీలకు వర్తించేది కాదని స్పష్టం చేశారు. బిల్లులో పొందుపరిచిన పూర్తి నిబంధనలు ఆన్‌లైన్ క్యాంపెయిన్ చేపట్టిన వారికి తెలుసో లేదో అని మంత్రి వ్యాఖ్యానించారు. కాగా ఉద్యోగుల పనివేళలు పెంచాలనే నిర్ణయం ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే తీసుకున్న నిర్ణయం కాదని, పనివేళలు పెంచాలని స్వయంగా ఐటీ కంపెనీలే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయని కార్మిక మంత్రి సంతోష్ లాడ్ తెలిపారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థలు, బీపీఓల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రోజుకు 12 గంటలకు పైగా పనిచేయడానికి వీలు కల్పించేలా నూతన బిల్లు అనుమతిస్తుంది. నూతన బిల్లు చట్టరూపం దాల్చితే రోజులో అత్యధికంగా 14 గంటల చొప్పున పనిచేసే వెసులుబాటు కలుగుతుంది. ఇప్పుడు ఓవర్‌టైంతో కలిపి గరిష్ఠంగా 10 గంటల వరకూ మాత్రమే ఐటీ ఉద్యోగులతో పనిచేయించే వెసులుబాటు ఉంది. కర్నాటక ప్రభుత్వ నూతన ప్రతిపాదనపై కార్మిక సంఘాల నుంచీ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది.

# వివక్షపై భగ్గుమన్న విపక్షం

## బడ్జెట్‌పై సురేష్ ప్రభు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో పలు రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని విపక్షాలు భగ్గుమన్నాయి. ఏపీ, బిహార్ మినహా ఇతర రాష్ట్రాల ఊసెత్తలేదని మండిపడ్డాయి. కేంద్ర బడ్జెట్‌లో వివక్షకు వ్యతిరేకంగా విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్ లోపల, వెలుపల నిరసనలు చేపట్టాయి. కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం చూపిన వివక్షకు వ్యతిరేకంగా విపక్షాలు చేపట్టిన నిరసనలపై బీజేపీ ఎంపీ సురేష్ గోపీ స్పందించారు. నిరసన చేపట్టడం విపక్ష హక్కని, వారి బాధ్యతను వారిని నిర్వర్తించనీయండని ఆయన వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్ దేశ పురోభివృద్ధికి రూపొందించారని, మధ్యతరగతి వారికి కొద్దిగా భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఈ బడ్జెట్‌లో ఆ దిశగా కొంత మేర వారికి ఊరట కల్పించడం జరిగిందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు, యజమానుల మధ్య సమతూకం పాటిస్తూ ఇరువురి ప్రయోజనాలనూ కాపాడే ప్రయత్నం జరిగిందని అన్నారు. ప్రజల దృష్టి కోణంలో బడ్జెట్‌ను చూడాలని, రాజకీయ కోణంలో కాదని విపక్షాలకు బీజేపీ ఎంపీ సురేష్ ప్రభు హితవు పలికారు. కాగా, అంతకుముందు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ప్రతిపక్ష 'ఇండియా' కూటమి నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బుధవారం ఉదయం సమావేశాలకు ముందు కూటమి పార్టీలకు చెందిన ఎంపీలంతా పార్లమెంట్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇది అని ఆరోపించారు.

## సంపాదకీయం

గురువారం, జూలై 25, 2024

# ఇరకాటంలో మోడీ!

2024లో మూడోసారి బీజేపీకి సార్వత్రిక ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీ రాకపోవడంతో ఇండియా కూటమితో పాటు బీజేపీ మూలం అయిన ఆరెస్సెస్ నుంచి గత కొంతకాలంగా మోడీపై పరోక్షంగా విమర్శల జడివాన కురుస్తోంది. ముఖ్యంగా "ఆశకు అంతులేదు. మనిషి ఇంకా ఇంకా కోరుకుంటాడు. కొందరు సూపర్ మ్యాన్ అవ్వాలనుకుంటారు. అక్కడితో ఆగిపోరు. భగవంతుడిగా మారాలని కోరుకుంటారు" భగవత్ చేసిన తాజా వ్యాఖ్య మోడీకి చెంపపెట్టులా అయిందని జనాంతికం. ఆరంభంలో ఆరెస్సెస్ మూలాలనుండి మోడీ ఎదిగి వచ్చినా అధికారంలో ఏకపక్షంగా స్థిరపడినప్పుడు, బీజేపీని ఆరెస్సెస్ ఛాయ పడకుండా బలమైన స్వేచ్ఛాయుత పాలన కొనసాగించారు. గతంలో వాజపేయి,ఎల్.కే. అద్వానీ ,మురళీ మనోహర్ జోషి మొదలైన అగ్రశ్రేణి నాయకులు రాజకీయంగా ఎన్నో ఉన్నత పదవులు అనుభవించినా ఆరెస్సెస్ సిద్ధాంతాలకు, ఆరెస్సెస్ నాయకత్వానికి వీరవిధేయత ప్రకటించారు. పార్టీ కార్యకలాపాలలోనూ, ప్రభుత్వ నిర్వహణలోనూ సంఘపరివార్ సూచనలు, సలహాలు స్వీకరిస్తూ పాలన సాగించారు. అయితే మోడీ వీరికి భిన్నంగా తనదైన ముద్రతో పాలన సాగించారు. ఒకవైపు అనాదిగా ఆరెస్సెస్ ఏ లక్ష్యాలను, ఆశయాలను కలిగి ఉందో వాటిని క్రమంగా ఒకటి తర్వాత ఒకటిగా ఆచరణ సాధ్యం చేస్తూ మోడీ తనదైన స్వీయ శైలితో ముందుకు సాగారు. ఆ సమయంలో ఆరెస్సెస్ కూడా మోడీ శైలిని బాహాటంగా విమర్శించలేదు. పైగా హర్షించింది. కానీ మూడోసారి తిరిగి బీజేపీని అధికారంలోకి తీసుకురాగలననే అతి ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించి మోడీ ఏకపక్ష నిర్ణయాలతో ముందుకు సాగటాన్ని ఆరెస్సెస్ జీర్ణించుకోలేకపోయింది. పైగా మోడీ కేబినెట్ మినిస్టర్లు కొందరు ఆరెస్సెస్‌తో బీజేపీకి సంబంధం లేదని, ఈ రెండూ ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా స్వతంత్రంగా వాటి, వాటి పరిధుల్లో పనిచేస్తాయని వ్యాఖ్యానించారు. అంటే బీజేపీ ఆరెస్సెస్‌పై ఆధారపడి, సంప్రదింపులు జరుపుతూ నిర్ణయాలను తీసుకోదని, స్వతంత్రంగా నిర్ణయాలను తీసుకుంటూ పాలన చేస్తుంది అనే అర్థంలో వారు మాట్లాడారు. మంత్రుల మాటలు, బీజేపీ జాతీయ నాయకుడు నడ్డా మాటలు ఆరెస్సెస్‌ను తీవ్రంగా నొప్పించాయి. మోడీ ఏకపక్ష నిర్ణయాలు, బహిరంగంగా ఎన్నికల సభలలో చేసిన ఉపన్యాసాలు భగవత్‌ను బాధించాయి. మూడో సారి ఎన్నికల్లో ఆరెస్సెస్ కార్యకర్తల ప్రమేయం లేకుండా బీజేపీ ఒంటరిగా స్వశక్తి పై ఆధారపడి నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగింది. కానీ ఎన్నికల ఫలితాలు ఆశించినట్లు రాకపోవడంతో మోడీ ప్రభుత్వం నితీష్ కుమార్, చంద్రబాబు మద్దతుతో ప్రభుత్వాన్ని నడపవలసి రావడంతో ఆరెస్సెస్ నాయకులకు మోడీపై, బీజేపీపై పరోక్షంగా, వ్యంగ్యంగా వ్యాఖ్యానించడానికి అవకాశం లభించింది. ఆరెస్సెస్ అధికార పత్రిక పాంచజన్యలోనూ మోడీ ఒంటెద్దు పోకడలపై సూటి పోటీ మాటలు రువ్వుతూ వ్యాసాలు వెలువడ్డాయి. గతంలో పుణేలో ఆరెస్సెస్ నూతన కార్యకర్తల శిక్షణా శిబిరంలో మాట్లాడుతూ...భగవత్ ములుకుల్లాంటి పలుకులతో బీజేపీ అగ్రనాయకుల వ్యవహార శైలిపై సునిశిత విమర్శలు చేశారు. ఇప్పుడు రెండోసారి మోడీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలలో తన గురించి తాను 'బయోలాజికల్‌గా తన తల్లికి జన్మించినా... స్వయంగా భగవంతుని ప్రతినిధిగా మహత్కార్యాలు చేయడానికి ఈ భూమిపై అవతరించినట్లు' చెప్పుకున్న మాటలను వ్యంగంగా అపహాస్యం చేస్తూ భగవత్ పరోక్షంగా మోడీపై వ్యాఖ్యనాలు గుప్పించారని కాంగ్రెస్ నాయకులు, దేశ ప్రజలు భావిస్తున్నారు.ఈ సందర్భంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశాలుగా మారాయి. జార?ండ్‌లోని బిష్ణుపూర్‌లో ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ఆశకు అంతులేదు. మనిషి ఇంకా ఇంకా కోరుకుంటాడు. కొందరు సూపర్ మ్యాన్ అవ్వాలనుకుంటారు. అక్కడితో ఆగిపోరు. భగవంతుడిగా మారాలని కోరుకుంటారు. కానీ భగవంతుడు తనను తాను సర్వాంతర్యామిగా చెప్తారు. ఆ విశ్వరూపుడిని మించింది ఇంకా ఏదైనా ఉందా అనేది ఎవరికీ తెలీదు. కార్యకర్తలు దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు. కానీ ఎన్నికల ఫలితాలు ఆశించినట్లు రాకపోవడంతో మోడీ ప్రభుత్వం నితీష్ కుమార్, చంద్రబాబు మద్దతుతో ప్రభుత్వాన్ని నడపవలసి రావడంతో ఆరెస్సెస్ నాయకులకు మోడీపై, బీజేపీపై పరోక్షంగా, వ్యంగ్యంగా వ్యాఖ్యానించడానికి అవకాశం లభించింది. ఆరెస్సెస్ అధికార పత్రిక పాంచజన్యలోనూ మోడీ ఒంటెద్దు పోకడలపై సూటి పోటీ మాటలు రువ్వుతూ వ్యాసాలు వెలువడ్డాయి.అయితే, భగవత్ చేసిన వ్యాఖ్యలు ప్రధాని మోడీని ఉద్దేశించినవేనని కాంగ్రెస్ అంటున్నది. ఇటీవల లోక్‌సభ ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ... 'మా అమ్మ చనిపోయిన తర్వాత నేను దైవాంశ సంభూతుడిని అని నాకు అనిపించింది. నాకు ఈ శక్తులను భగవంతుడే అందించాడు. నేను ఆ దేవుని దూతనే తప్ప మరొకటి కాదు' అని అన్నారు. దీన్ని ఉద్దేశించే భగవత్ వ్యాఖ్యానించినట్లు, లోక్ కల్యాణ్ మార్గ్ లక్ష్యంగా జార్ఖండ్ నుంచి నాగపూర్ పేల్చిన తాజా అగ్ని క్షిపణి గురించిన వార్త.. స్వయం ప్రకటిత మానవాతీత ప్రధానమంత్రికి తెలిసే ఉంటుంది' అని జైరాం రమేష్ ట్వీట్ చేశారు.

# గన్నేరువరం ఎంపీవో గా శ్రీనివాస్

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం: గన్నేరువరం మండల పంచాయతీ అధికారి గా కొత్తపల్లి నుండి బదిలీ పై వచ్చిన డి.శ్రీనివాస్ బుధవారం మండల కేంద్రంలో ఎంపీవో గా బాధ్యతలు స్వీకరించారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్‌లో అవకాశం ఇవ్వాలి

## - జిల్లా విద్యాధికారికి వినతిపత్రం ఇచ్చిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల: ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతులలో ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఒకే వ్యక్తికి మూడు పోస్టులు ప్రమోషన్లో ఆన్లైన్ ద్వారా రావడం మూలంగా ఒకే పోస్టులో జాయిన్ కావడం జరిగిందని,ఇంకా వేరే సబ్జెక్టులో మిగిలిన రెండు రోస్టర్ పాయింట్లు మిగిలిపోయాయని అట్టి రోస్టర్ పాయింట్లు నిండకుండా ఖాళీగా ఏర్పడుతుండటంతో ఈ ఏర్పడిన ఖాళీలు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు రోస్టర్ పాయింట్ ద్వారా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇట్టి అంశం మీద మిగిలిన సబ్జెక్టులో రోస్టరు కోల్పోయిన ఎస్సీ ఎస్టీలకు తిరిగి సీనియార్టీ లిస్టు ప్రకారం మిగిలిన సీనియర్ ఉపాధ్యాయులను ఇంక్లూడింగ్ చేసి లెఫ్టోవర్ వేకెన్సీస్ లో ప్రమోషన్ అవకాశం కల్పించాలని జిల్లా విద్యాధికారి ఎ రమేష్ కుమార్ ఉపాధ్యాయ సంఘాల పక్షాన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యాధికారి సానుకూలంగా స్పందించి ఏదైనా పొరపాటు జరిగితే సవరిస్తానని తెలుపుతూ అందరికీ న్యాయం జరిగేలా పాటుపడతానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో బి. టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్, జిల్లా అధ్యక్షుడు కుమ్మరి మల్లేశం,టి.ఎస్.టి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హాజు నాయక్,టి టి యు జిల్లా అధ్యక్షులు కొండికొప్పుల రవి మరియు ఉపాధ్యాయులు తారాచంద్ నాయక్, రాజు నాయక్,మడికంటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గవ్వ వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కొహెడ: బుధవారం కోహెడ మండల కేంద్రంలో గవ్వ వంశీధర్ రెడ్డి యువసేన మండల అధ్యక్షుడు ఎండి ఓవేజ్ సీనియర్ యూత్ నాయకులు గుగ్గిళ్ళ కార్తీక్ ఆధ్వర్యంలో గవ్వకమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు వంశీధర్ రెడ్డి అభిమానులు గజమాలతో శాలువాలతో గవ్వ వంశీధర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వంశీధర్ రెడ్డి చిన్నతనం నుండి సామాజిక స్పృహతో పేద ప్రజలకు అండగా ఉంటూ విద్యార్థులకు యువతకి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన తెలంగాణ ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించి కరోనా కష్టకాలంలో నిరుపేదలకు తన వంతు సహాయం చేసిన గొప్ప నాయకుడు అని వారు కోహెడ మండలంలో వంశీధర్ రెడ్డి జన్మించడం మా మండల ప్రజలందరి అదృష్టమని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అందరికీ స్ఫూర్తిగా ఉండాలని భవిష్యత్తులో ప్రజాప్రతినిధిగా ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు వంశీధర్ రెడ్డి అభిమానులు ఆత్మీయులు సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు ఆర్థర్ కాటన్...


"నిత్య గోదావరీ స్నాన పుణ్యదోయోమహామతిః, స్మరామ్యాంగ్లేయ దేశీయం కాటనుం తం భగీరథం" ఆంధ్ర ప్రదేశ్ లోని ఉభయ గోదావరి నదీ తీర వాసులు గోదావరీ స్నానాల సమయంలో సంకల్పం చేసేప్పుడు పఠించే సాంప్రదాయం ఆచరిస్తారు. అపర భగీరుథుడైన ఆంగ్లేయ ఇంజినీర్ సర్ ఆర్థర్ కాటన్ కారణంగా తాము నిత్యం ఉదయాన్నే గోదావరి స్నానమా చరించే భాగ్యం కలిగిందన్నది దాని సారాంశం. కేవలం గోదావరి స్నానమాచరించే అవకాశమే కాదు, తమ జీవితాల్లో సమూల మార్పులకు మూలం ఆర్థర్ కాటన్ ఆలోచనే అని గోదావరి తీర వాసులు నేటికీ విశ్వసిస్తారు. అందుకు అనుగుణంగా ఆయనను నిత్యం తమ పూజా మందిరంలో కొలిచేవాళ్లు, తమ ఇంటి వద్ద, సమీపాలలో కాటన్ మహాశయుని విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఆరాధించేవాళ్లు చాలామంది కనిపిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో అనేక అంశాలలో గోదావరి, కృష్ణా తీరం ముందు ఉండడంలో కాటన్ శ్రమ ఉందని భావించక తప్పదు. కాటన్ దొర అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ (మే 15, 1803 – జూలై 24, 1899) బ్రిటిషు సైనికాధికారి, నీటిపారుదల ఇంజనీరు. కాటన్ తన జీవితాన్ని బ్రిటిషు భారత సామ్రాజ్యములో నీటిపారుదల, నావికాయోగ్యమైన కాలువలు కట్టించడానికి జీవితాన్ని ఫణంగా పెట్టిన మేధావి, కార్యశీలి. కాటన్ 15 ఏళ్ల వయసులో ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంజనీరింగు సర్వీసుల్లో చేరి శిక్షణ పొందారు. 1819లో రాయల్ ఇంజనీర్స్ దళంలో సెకండ్ లెఫ్టెనెంట్‌గా నియమితుడైన ఆయన విధి నిర్వహణలో భాగంగా 18 ఏళ్ల వయసులో భారత దేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాస్‌లో ఉద్యోగిగా పనిచేశారు.

అక్కడి నుంచి ఈస్ట్ ఇండియా కంపెనీ తరుపున దక్షిణ భారత చెరువుల శాఖకు ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆ సమయంలో 1828–29 మధ్య కాలంలో కావేరీ నది వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేశారు. కరువు పీడిత ప్రాంతం గోదావరి డెల్టాగా రూపాంతరం చెందడంలో ధవళేశ్వరం వద్ద నిర్మించిన ఆనకట్ట ప్రధాన పాత్ర పోషించింది. అప్పటి జిల్లా అధికారిగా ఉన్న సర్ హెన్రి మౌంట్ పంపించిన నివేదిక ఆధారంగా ఆనకట్ట నిర్మాణం ఆలోచన తెరమీదకు వచ్చింది. ఆర్థర్ కాటన్ అనే ఇంజనీరుకు సదరు ప్రతిపాదన అప్పగించి, సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని బ్రిటీష్ ప్రభుత్వం అప్పగించడంతో ఆయన అందుకు అనువైన ప్రాంతం కోసం సుదీర్ఘ అన్వేషణ చేశారు. అలా 1840లోనే కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణ సాధ్యాసాధ్యాలపై ఆయన రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను అప్పటి మద్రాసు గవర్నరు మార్కస్ ట్వేల్ డేల్ ఆమోదించారు. లండన్‌లోని బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆమోదానికి పంపించారు. ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించిన తర్వాత, 1846 ధవళేశ్వరం వద్ద గోదావరిపై ఆనకట్టను కాటన్ ఆధ్వర్యంలో నిర్మించేందుకు లండన్ నుంచి అనుమతి లభించింది. 1847 ఏప్రిల్ నెలలో ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆనకట్ట నిర్మాణంలో పది వేలమంది కూలీలతో పాటుగా ఐదు వందల మంది వడ్రంగులు, ఐదు వందల మంది కమ్మరులను వినియో గించారు. ధవళేశ్వరం వద్ద గోదావరి సుమారుగా 6 కి.మీ. వెడల్పు ఉంటుంది. 1847 అగస్టు మూడో వారంలో రైల్వే వ్యాగన్ల ద్వారా ఉక్కు, రాయిని ధవళేశ్వరానికి తరలించారు. దాంతో యంత్ర సామాగ్రితో నిర్మాణపు పనులు ముమ్మర మయ్యాయి. నది ఒడ్డుకు చేర్చిన రాళ్లు, ఇతర సామగ్రిని పడవల ద్వారా నదిలోని నిర్మాణ ప్రాంతానికి రవాణా చేసేవారు. ఇందుకు 25 టన్నుల భారం మోయగల 18 నావలను వినియోగించారు. కాటన్ కు కూలీలతో పాటుగా ఇంజనీర్లయిన భారతీయులు కూడా కొందరు తోడుగా ఉన్నారు. వారిలో తొలి నాటి ఇంజనీర్లలో ఒకరైన రాజ్ బహుదూర్ వీణం వీరన్న కూడా ఉన్నారు. కాటన్ పర్యవేక్షణలో ఈ ఆనకట్టను వేగంగా పూర్తి చేశారు. తర్వాత 1852 గన్నవరం అక్విడక్టు పనులు కూడా కాటన్ ప్రారంభించారు. ఐదేళ్ల లోనే నిర్మాణం జరగడంతో 1852 నాటికి అందుబాటు లోకి వచ్చింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతమున్న సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌కి పూర్వ రూపంగా ఆనకట్ట ఉండేది. అనేక వరదల తాకిడికి ఆనకట్ట దెబ్బ తినడంతో చివరకు 1970వ దశకంలో కొత్తగా బ్యారేజ్ నిర్మాణం చేశారు. 20వ శతాబ్దం తొలినాళ్లలోనే ఆయా ప్రాంతాల్లో వెనువెంటనే ఆరు లక్షల ఎకరాల భూమి సాగు కిందికి రావడం తో పాటు, పారిశ్రామికాభివృద్ధి, విస్తారంగా పంటలు, రవాణా సదుపాయాలు ధవళేశ్వరం ఆనకట్ట ద్వారా గోదావరి జల ప్రవాహం ద్వారా లభించాయి. కృష్ణానదిపై విజయవాడ వద్ద ఆనకట్టకు ప్రోద్బలం కూడా కాటన్ దే. ఆయన బెంగాల్, ఒడిసా, బీహారు, మొదలైన ప్రాంతాల నదులను మానవ ఉపయోగం చేయడానికి ఎన్నో పరిశోధనలు, పరిశీలనలు చేశాడు. తెలుగు వారే కాదు తమిళులు, ఒరియాలు, బెంగాలీలు, ఒరియాలు, బీహారీలు మొత్తం భారతీయులే ఆయనకు ఎంతో రుణ పడి ఉంటారు. తమపాలిట



దుఃఖదాయినిగా ఉన్న గోదావరిని, ప్రాణదాతగా మార్చిన ఆర్థర్ కాటన్... అపర భగీరథునికి, ప్రాతః స్మర స్మరణ చేయడం తప్ప ఏమిచ్చుకోగలరు. నది ఒడ్డుకు చేర్చిన రాళ్లు, ఇతర సామగ్రిని పడవల ద్వారా నదిలోని నిర్మాణ ప్రాంతానికి రవాణా చేసేవారు. ఇందుకు 25 టన్నుల భారం మోయగల 18 నావలను వినియోగించారు. కాటన్ కు కూలీలతో పాటుగా ఇంజనీర్లయిన భారతీయులు కూడా కొందరు తోడుగా ఉన్నారు. వారిలో తొలి నాటి ఇంజనీర్లలో ఒకరైన రాజ్ బహుదూర్ వీణం వీరన్న కూడా ఉన్నారు. కాటన్ పర్యవేక్షణలో ఈ ఆనకట్టను వేగంగా పూర్తి చేశారు. తర్వాత 1852 గన్నవరం అక్విడక్టు పనులు కూడా కాటన్ ప్రారంభించారు. ఐదేళ్ల లోనే నిర్మాణం జరగడంతో 1852 నాటికి అందుబాటు లోకి వచ్చింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతమున్న సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌కి పూర్వ రూపంగా ఆనకట్ట ఉండేది.

## కిల్లింగ్ లుక్స్ తో దిల్ ఖుష్ చేస్తున్న అరియానా గ్లోరీ



# పొలిమేర నిర్మాతల పంచాయితీ...!

## వంశీకృష్ణపై ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో గౌరీకృష్ణ ఫిర్యాదు




పొలిమేర మూవీ నిర్మాతల మధ్య వివాదం కొత్త మలుపు తీసుకున్నది. పొలిమేర 3 నిర్మాతపై గౌరీ కృష్ణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఫిర్యాదు చేశారు. శ్రీకృష్ణ క్రియేషన్స్‌పై పొలిమేర–2 మూవీని గౌరీ కృష్ణ నిర్మించారు. వంశీకృష్ణ నందిపాటి నిర్మాతగా ఇటీవల పొలిమేర–3ని ప్రకటించిన విషయం తెలిసిందే. పొలిమేర–2 మూవీకి వంశీకృష్ణ పంపిణీదారుగా ఉన్నారు. అయితే, పొలిమేర–2 సంబంధించిన డబ్బులు వంశీకృష్ణ ఇవ్వాలి ఉందని.. తన అనుమతి లేకుండానే పొలిమేర–3 సినిమాను అనౌన్స్ చేరని.. తనకు న్యాయం చేయాలంటూ ఆయన ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో గౌరీకృష్ణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధ్యక్షుడు దిల్ రాజుకు లేఖ రాశారు. గత ఏడాది నవంబర్ 27న వంశీకృష్ణ నందిపాటి, ఆయన బృందంపై ఫిర్యాదు చేశానని.. దాన్ని పరిశీలించాలని కోరారు. ఫిలిం ఛాంబర్‌కు చెందిన నిర్మాత ప్రసన్నకుమార్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వివాదంలో తలదూర్చడంతో పాటు తను బెదిరింపులకు గురి చేస్తున్నాడని.. పలు డాక్యుమెంట్లపై సంతకం చేయాలని బెదిరిస్తున్నారని.. మరో వైపు వంశీకృష్ణ తనను చంపేస్తానని బెదిరిస్తున్నాడని వాపోయారు. రిఫండబుల్ అడ్వాన్స్ బేసిస్‌పై తన వంత వంశీకృష్ణ ఏపీ, తెలంగాణ హక్కులకు సంబంధించి పొలిమేర–2 సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులను కొనుగోలు చేశాడని తెలిపారు. ఇంత వరకు మూవీ కలెక్షన్ల వివరాలు చెప్పలేదని.. సినిమా విడుదల సమయంలో అడ్వాన్స్ ఇచ్చి నా బ్లాంక్ చెక్కులు, సంతకం లేని బ్లాంక్ లెటర్లు, బాండ్ పేపర్లు సెక్యూరిటీగా తీసుకున్నారని.. అవి వారివద్ద పెట్టుకొని బెదిరింపులకు గురి చేస్తున్నారని గౌరీకృష్ణ పేర్కొన్నారు. ఈ విషయంలో ఫిలిం ఛాంబర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. పొరమేర–3లో పొరమేర–2 కంటెంట్‌ను వాడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సత్యం రాజేశ్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను ప్రధాన పాత్రల్లో వచ్చింది 'మా ఊరి పొలిమేర'. 2021లో సస్పెన్స్ థ్రిల్లర్‌గా వచ్చిన మూవీ హిట్‌గా నిలిచింది. తొలి భాగాన్ని మధుపల్లి భోగేంద్ర నిర్మించగా.. రెండో పార్ట్‌ని గౌరీకృష్ణ నిర్మించారు. తాజాగా పొలిమేర–3 ప్రకటించారు.

# మళ్లీ వాళ్ళతోనే సమంత



"ఫ్యామిలీ మేన్ 2cలో నటించింది సమంత. ఆమె అందులో నటించడానికి ప్రధాన కారణం రాజ్–డీకే. వీళ్ల చొరవ కారణంగానే తొలిసారి ఓటీటీలో అడుగుపెట్టింది సామ్. ఆ తర్వాత వాళ్లతోనే "సిటాడెల్" ఇండియన్ వెర్షన్ కూడా చేసింది. మళ్లీ ఇప్పుడు వాళ్లతోనే మరో ప్రాజెక్టు చేయడానికి రెడీ అవుతోందంట ఈ ముద్దుగుమ్మ. "తుంబాడ్" లాంటి సస్పెన్స్–థ్రిల్లర్ తీసి అందర్నీ తనవైపు తిప్పుకున్న అనీల్ బార్వే దర్శకత్వంలో ఓ ఒరిజినల్ మూవీ చేయబోతోందట సమంత. ఈ ప్రాజెక్టుకు రాజ్–డీకే నిర్మాతలుగా వ్యవహరించబోతున్నారు. నెట్ ఫ్లిక్స్ కోసం ఈ డీల్ సెట్ అయినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సమంత చేతిలో చాలా ప్రాజెక్టులున్నాయి. ఓ మలయాళీ సినిమా ఆల్రెడీ మొదలైంది. ఇక స్వయంగా తనే నిర్మాతగా మారి ఓ సినిమా ప్రకటించింది సమంత. అయినప్పటికీ ఆమె ఇంకా ఏ సినిమా సెట్స్ పైకి ఆమె వెళ్ళలేదు. అంతలోనే ఈ ప్రచారం కూడా మొదలైంది. ఐతే, ఈ సినిమా అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.

## వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టమంటోన్న బడ్డీ ఫేం ప్రిషా సింగ్



టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ నటించిన స్పై సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది ప్రిషా సింగ్. ఈ భామ ప్రస్తుతం టాలీవుడ్ యాక్టర్ అల్లు శిరీష్ హీరోగా బడ్డీ సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది ప్రిషా సింగ్. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన బడ్డి ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నాడు. నా పాత్ర పట్ల నేనంత కాన్ఫిడెంట్‌గా లేను. ఎందుకంటే ఆ పాత్రకు భిన్నమైన వ్యక్తిత్వం, ప్రవర్తనా శైలి అవసరం. అందుకోసం చాలా విస్తృతంగా ప్రిపేర్ కావాల్సి వచ్చింది. నా రోల్ కోసం చాలా మంది ఎయిర్‌హోస్టెస్‌ల బాడీ లాంగ్వేజ్‌ను గమనించడం, వారెలా నడుస్తున్నారు. మాట్లాడుతున్నారని గమనించా. డైరెక్టర్ కూడా నా పాత్ర మరింత ఉత్తమంగా రావడానికి కొన్ని రెఫరెన్స్‌లు అందించాడని చెప్పింది ప్రిషా సింగ్. టాలీవుడ్‌లో తనలోని యాక్టింగ్ స్కిల్స్‌ను చూపించే ప్రభావవంతమైన పాత్రల కోసం ఎదురుచూస్తున్నానంది. ఈ భామకు నటనతోపాటు వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టమట. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సఫారీ రైడ్ చేస్తూ చేసిన వైల్డ్ లైఫ్ జర్నీపై ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని స్టిల్స్ కూడా షేర్ చేసింది. నేను వృక్ష, జంతుజాలాన్ని ఆస్వాదించడాన్ని ఆనందిస్తా. నా వరకు ఫొటోగ్రఫీ అంటే కేవలం జంతువులు, వైల్డ్‌లైఫ్ యాక్టివిటీస్‌ను కెమెరాలో బంధించడం మాత్రమే కాదు.. వాటి స్వచ్ఛమైన భావోద్వేగాలను తెలుసుకోవడం. అది నాకు చాలా సంతృప్తిని, మంచి అనుభూతిని అందిస్తుందని చెప్పుకొచ్చింది. ప్రతి స్టిల్, విజువల్ గురించి చెప్పడానికి ఒక ఆసక్తికరమైన కథ ఉంటుంది. వన్యప్రాణి ఫొటోగ్రఫీ కూడా నా యాక్టింగ్ స్కిల్స్‌ను పెంచింది. ఇది కెమెరాను ఉత్తమంగా స్వీకరించడంలో నాకు సహాయపడిందని చెప్పింది.

# మళ్ళీ జాన్వీ హుషారు..

జాన్వీ కపూర్ పూర్తిగా కోలుకుంది. అనారోగ్యం నుంచి కోలుకున్న ఆమె తొలిసారి ఈరోజు బయటకొచ్చింది. తన కొత్త సినిమా ప్రమోషన్ లో ఆమె ఎప్పట్లానే మెరిసింది. "ఉలజ్" సినిమా ప్రమోషన్ కోసం మరోసారి మీడియా ముందుకొచ్చింది జాన్వీ కపూర్. ఆమెకు ఈమధ్య ఫుడ్ పాయిజన్ అయిన సంగతి తెలిసిందే. ఆమెను హుటాహుటిన హాస్పిటల్ లో జాయిన్ చేశారు. దీంతో 2 రోజుల పాటు తన సినిమా ప్రచారానికి దూరమైన జాన్వీ కపూర్, ఈరోజు మీడియా ముందుకొచ్చింది. సినిమా గురించి మాట్లాడింది. ఈ సందర్భంగా తన తల్లి, చెల్లెలిపై ఆసక్తికర ప్రకటనలు చేసింది. అమ్మ (శ్రీదేవి) బతికున్నంతవరకు తనకు, తన చెల్లి ఖుషీ కపూర్ కు స్వయంగా తినిపించేందట. తల్లి మరణించిన తర్వాత ఇంట్లో తన భోజనం తానే చేస్తున్నానని, అప్పుడప్పుడు ఖుషీ కపూర్ కు తను తినిపిస్తున్నానని చెప్పుకొచ్చింది. చర్మ సౌందర్యానికి నెయ్యి చాలా మంచిదని, అయితే ఖుషీకి నచ్చదని, అలాంటి సందర్భాల్లో తను స్వయంగా చెల్లెలికి తినిపిస్తానని అంటోంది.

